



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 10, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# 2029లోనే అసెంబ్లీ ఎన్నికలు..

- 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'పై సీఎం స్పష్టం
- డిలిమిటేషన్‌లో దక్షిణాదికి అన్యాయం వద్దు.. ప్రస్తుత నిష్పత్తే కొనసాగాలి
- జిల్లాల కుదింపు లేదు.. కులగణన సామాజిక న్యాయానికి పునాది
- మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ఆగదు.. కేసీఆర్ కుటుంబంపై రేవంత్ ఘాటు విమర్శలు



తెలంగాణ రాజకీయ భవిష్యత్తు , జాతీయ స్థాయి ఎన్నికల విధానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతనిచ్చారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' దిశగా అడుగులు పడుతున్న నేపథ్యంలో, 2029లో దేశవ్యాప్తంగా జరిగే సాధారణ ఎన్నికలతో పాటే తెలంగాణ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో నియోజకవర్గాల విభజన, రాష్ట్రాల వాటాపై ఆయన తన గళాన్ని వినిపించారు. రాబోయే డిలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియపై రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. జనాభా ప్రాతిపదికన ఎంపీ స్థానాలను పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రాల మధ్య ఉన్న ఎంపీ స్థానాల నిష్పత్తి ప్రకారమే భవిష్యత్తులోనూ విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలను శిక్షించేలా కాకుండా, ప్రస్తుతం ఉన్న నిష్పత్తిని కాపాడుతూనే నియోజకవర్గాల పెంపు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ ఇస్తున్న రూపాయికి వస్తోంది 42 పైసలే..

- తెలంగాణ కేంద్రానికి రూపాయి చెల్లిస్తే, అక్కడి నుంచి 42 పైసలు మాత్రమే వస్తున్నాయి
- దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోంది
- యూపీ రూపాయి చెల్లిస్తే, కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయాలు తిరిగి ఇస్తుంది
- బీహార్ రూపాయి చెల్లిస్తే, అక్కడ ఆరు రూపాయాలు తిరిగి ఇస్తున్నారు -సీఎం రేవంత్



# పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు

- వికసిత భారత్ గురించి విద్యార్థులు ఆలోచించడంపై ప్రధాని మోదీ హర్షం
- అన్నం వృథా చేయకపోవడం దేశ నిర్మాణంలో భాగమేనని సూచన
- విజయానికి క్రమశిక్షణే పునాది అని విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ

10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ 'పరీక్షా పే చర్చ 2026'

- మిగతా 2వ పేజీలో

# కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

- అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు
- రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదన్న కేటీఆర్
- రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య



2లో

# కాంగ్రెస్, బీజేపీ మధ్యే మున్సిపోరు

## గోదావరిఖని ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి.. హామీలను విస్మరిస్తూ కాంగ్రెస్ వంచన

శ్రీరాంపూర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగైందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికులకు ఇప్పటికే కోత విధించిన ఆదాయపన్ను తిరిగి చెల్లిస్తామని, భవిష్యత్‌లో పూర్తిగా మాఫీ చేస్తామని మంత్రి కిషన్‌రెడ్డి అభయం ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బీజేపీ కేంద్ర నాయకుడు ఎస్.కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన

- మిగతా 2వ పేజీలో






# బ్లూ రిబ్బన్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ విదేశీవిద్యకు విశాఖ వేదిక

### గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026 కు విశేష స్పందన







విశాఖపట్నం వార్త మిర్రర్ ప్రతినిధి : ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ విశాఖ నగరంలో నిర్వహించిన "వైజాగ్ బిగ్గెస్ట్ గ్లోబల్ ఎడ్యుకేషన్" ఫెయిర్ 2026 షార్ట్ ఫిలిం కాంపిటీషన్ దిగ్విజయంగా నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ బ్లూ రిబ్బన్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన సుమారు 30 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పైడా కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఇలాంటి ఎడ్యుకేషనల్ మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రశంసించారు. భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

**రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ డైరెక్టర్ పి సంతోష్ కుమార్ మాట్లాడుతూ**

తన 18 ఏళ్ల వృత్తి జీవితంలో విశాఖ విద్యార్థుల నుండి వచ్చినటువంటి అద్భుతమైన స్పందన ఎక్కడ చూడలేదని హర్షం వ్యక్తం చేశారు. మన దేశంలోనే ముంబై వంటి నగరాల్లో చదువుకోవడం కంటే యూరప్ దేశాల్లో విద్య అత్యంత చవకగా లభిస్తుంది విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు మైక్రో స్టాప్ వంటి దిగ్గజం సంస్థల నుండి ట్రైనర్లను రప్పిస్తున్నాము, అలాగే కపిల్ గ్రూప్ కు చెందిన టాస్క అకాడమీ ద్వారా నాణ్యమైన శిక్షణ కోసం ప్రత్యేక ఒప్పందం చేసుకున్నాము అని ఆయన వివరించారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, యూరప్, న్యూజిలాండ్, సౌత్ కొరియా వంటి దేశాలలోని 25 కు పైగా అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలతో తమకు ఒప్పందాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా 85 వరకు స్కాలర్షిప్లు ఇప్పిస్తున్నామని విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు తొలగించేందుకు 100 లోన్ అసిస్టెన్స్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విదేశీ ప్రయాణానికి ముందే విద్యార్థులను సిద్ధం చేసేందుకు జంపు స్టార్ట్ క్యాంపస్ ప్రోగ్రాం అందుబాటులో ఉందని మరిన్ని వివరాలకు తమ వెబ్సైట్లో సంప్రదించాలని కోరారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అలయన్స్ ఇన్స్టిట్యూట్ కొల్ల సతీష్ కుమార్, మనోజ్ కుమార్, శ్రావణి, టీం బ్లూ రిబ్బన్ సభ్యులు పాల్గొన్నారు

# భువనగిరి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కారు టాప్ గేర్.!

### 28వ వార్డు కౌన్సిలర్ గుమ్మల సరిత- మల్లేశం గెలుపుకై క్యామ మల్లేష్ భారీ ప్రచారం
### భువనగిరి ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేస్తాం - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుమ్మల సరిత –మల్లేశం గెలుపుకై భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ 28వ వార్డు కౌన్సిలర్ గుమ్మల సరిత –మల్లేశం గెలుపు ఖాయమని అన్నారు. భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. చివరి రోజు ప్రచారంలో కారు గుర్తుకు ఓటేద్దాం.! బిఆర్ఎస్ పార్టీని గెలిపిద్దామని నినాదాలతో గులాబీ శ్రేణుల్లో ఉరకలెత్తుతున్న ఉత్సాహంతో కనపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు భువనగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ప్రచారానికి బ్రేక్

స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేస్తే రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించింది. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎన్నికల ప్రచారం చేసినా చర్యలు తీసుకుంటామని తెలిపింది. పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, పార్టీ ప్రచారకర్తలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యదర్శి లింగ్యానాయక్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి బుధవారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు.

**పోలింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్**

బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుముదిని సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో పోలింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ నెల 11న జరగనున్న ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ ప్రణాళికతోపాటు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ మెటీరియల్‌తో సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే తరలించాలని స్పష్టం చేశారు. పోలింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను డీజీటీ వాహనాల్లో ఎస్కార్ట్‌తో మాత్రమే స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వారీగా కౌంటర్ల ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, రూట్ వారీగా బస్సుల ఏర్పాటు, పోలింగ్‌కు ముందు రోజు చేపట్టాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్ పలు సూచనలు చేశారు.

**నేటి నుంచే సిబ్బంది కదలిక**

ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది మంగళవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ కేంద్రాలకు బయలుదేరనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో మొత్తం 12,993 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కోసం 123 కేంద్రాలను ఏర్పాటు చేయగా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచేందుకు 137 స్ట్రాంగ్ రూమ్‌లు సిద్ధం చేశారు. ఒకే విడతలో జరిగే ఈ ఎన్నికల్లో వివిధ శాఖలకు చెందిన సుమారు 20 వేల మంది సిబ్బందితో పాటు దాదాపు 25 వేల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు. ఈ నెల 13న 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 8,195 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం.. 24 వేల కోళ్ల మృతి

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ మరోసారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సదుం మండలంలోని మూడు గ్రామాల్లో వేలాది కోళ్లు అంతుచిక్కని రీతిలో మరణించడం స్థానికంగా ఆందోళనకు దారితీసింది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టింది.ఠవివరాల్లోకి వెళితే.. సదుం మండలంలోని పుట్టవాండ్లపల్లె, కంభంవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా కోళ్లు భారీ సంఖ్యలో చనిపోతున్నాయి. దీంతో అనుమానం వచ్చిన పశు సంవర్ధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. మరణించిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ పరీక్షల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అమ్మగారిపల్లె, పుట్టవారిపల్లె గ్రామాల్లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని స్పష్టమైందని, కంభంవారిపల్లె నివేదిక రావాల్సి ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై వెల్లడించారు. ఈ పరిణామాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

# కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# అమెరికాతో ఉద్రిక్తతలు.. 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్‌లో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ 37 ఏళ్లుగా పాటిస్తున్న ఒక కీలక సంప్రదాయాన్ని తొలిసారిగా పక్కనపెట్టారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 8న జరిగే వైమానిక దళ కమాండర్ల సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. 1989లో నాయకత్వ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఖమేనీ ప్రతి సంవత్సరం ఈ సమావేశానికి హాజరవుతూ వస్తున్నారు. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో కూడా ఆయన ఈ సమావేశాన్ని నిర్వహించారు. 1979 ఫిబ్రవరి 8న ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు పహ్లవి రాజవంశాన్ని కూలదోసి, ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అయతొల్లా రుహొల్లా ఖమేనీకి మద్దతు ప్రకటించారు. ఆ చారిత్రక ఘటనకు గుర్తుగా ఏటా ఈ తేదీన వైమానిక దళ ఉన్నతాధికారులు సుప్రీం లీడర్‌తో భేటీ అవుతారు. ఈ ఏడాది ఖొమేనీకి బదులుగా ఆర్మీ చీఫ్ అబ్దొల్‌రహీం మౌసవి కమాండర్లతో సమావేశమయ్యారు.

### జనసేన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో ట్విస్ట్

జనసేన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు కొనసాగుతున్నాయి. విచారణ కమిటీ నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది. అరవ శ్రీధర్ అంశంపై జేఎల్పీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. మొన్న జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలోనూ అరవ శ్రీధర్ వ్యవహారంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అయినా ఇప్పటి వరకు విచారణ కమిటీ నివేదిక సిద్ధం కాకపోవడం హాట్ టాఫిక్ గా మారింది. గత నెల 27వ తేదీన వీడియోలు బయటికి వచ్చినప్పటికీ ఎమ్మెల్యేపై ఎందుకు చర్యలు లేవు? అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. విచారణ కమిటీ ఏర్పాటు చేసి రెండు వారాలు గడిచినా నివేదిక రాకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే, అరవ శ్రీధర్‌ను కాపాడే ప్రయత్నమేనా? జరుగుతుందని విపక్షాల ఆరోపణలు చేస్తున్నాయి. అరవ శ్రీధర్ వ్యవహారంపై నివేదిక మరింత ఆలస్యం అయింది. ఈ వారంలో మరోసారి రైల్వే కోడూరులో విచారణ కమిటీ పర్యటించనుంది.

# సర్‌కు ఆటంకం కలిగిస్తే ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

వినిపించడం తెల్సిందే. 'వాట్సాప్ ద్వారా కాకుండా ఈసీ అధికారికంగా ఆదేశాలు జారీ చేయాలి. వాటిని ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. మైక్రో అబ్జర్వర్లను తొలగించాలి'అని కోరారు. వీటిపై సుప్రీంకోర్టు కేంద్రం, ఈసీలకు నోటీసులు జారీ చేసింది. సోమవారం వీటిపై ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. 'సర్ విషయంలో ఎదురయ్యే ఆటంకాలను తొలగిస్తాం. ఈ విషయంలో ఎటువంటి అడ్డంకులను కలిగించం. ఇందులో మావైఖరి సుస్పష్టం'అని సీజేఐ తెలిపారు. సర్ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అవగాహన లేని అధికారులను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారు(ఈఆర్‌వో)లను నియమించిందంటూ ఈసీ తరఫున సీనియర్ లాయర్ డీఎస్ నాయుడు అభ్యంతరం తెలపగా మైక్రో అబ్జర్వర్లు ఏకపక్షంగా ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారంటూ బెంగాల్ ప్రభుత్వం తరఫున న్యాయవాది శ్యామ్ దివాన్ ఆందోళన వ్యక్తం చేశారు.



## కారు జోరు కోరుట్ల 10 వ వార్డు టి ఆర్ ఎస్ అభ్యర్థి క్యాతం శారద గడప గడప కు ప్రచారం.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 9

కోరుట్ల పట్టణంలోని 10వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి క్యాతం శారద కు మద్దతుగా ప్రచారం చేసిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మరియు పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఉపాధ్యక్షులు "గుర్రం శ్రావణ్ నేత," మరియు రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు "గుంటుక రూప" మరియు ఎల్బీనగర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు క్రాంతి విజయ్ నేత, మరియు జనరల్ సెక్రెటరీ గుండేటి విజయ్ నేత పాల్గొన్నారు. 10వ వార్డులో ఓటరు మహాశయులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ, క్యాతం శారదను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడప కు ప్రచారం చేశారు.



## సేవ పురస్కారం అందుకున్న కాంగ్రెస్ నాయకులు ఎల్ వెంకటేష్ ముదిరాజ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ అనంతరం వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సినీ నటులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాంటివి మీడియా, పత్రికలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 9

ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేసేవి మీడియా, పత్రికలని ఎంపీడీవో బింగి చిరంజీవి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో న్యూస్ 9 టీవీ మీడియా 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేవి మీడియా, పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా పత్రికల పాత్ర కీలకమని అన్నారు. నేటి సమాజంలో మీడియా, పత్రికల పాత్ర కీలకమని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోసంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తీర్చాల్సిన అవసరం మీడియా, పత్రికలపై ఉందన్నారు. వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచురిస్తూ సమసమాజ నిర్మాణానికి పాటుపడుతున్నవి మీడియా పత్రికలేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ, న్యూస్ 9 టీవీ ప్రతినిధి అనుపురం లింబాద్రి గౌడ్, పాత్రికేయులు చింతకుంట సాయికుమార్, కనికరపు లక్ష్మణ్, వాసం లింబాద్రి, కల్లెం శ్రీనివాస్,గన్నవరం గంగాధర్, పడాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 09 జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం లోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన, షీ టీమ్, మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలు, నివారణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన, కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కళాబృందం సభ్యులు పాటలు పాడుతూఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, రవీందర్, అలీ రాజా, గంగ జమున సత్యనారాయణ, నాగరాజు పద్మజ, తిరుమల వనిత, శ్రీకాంత్, గంగాధర్, పోలీస్ సిబ్బంది పూజిత, కమల్, రమేష్, సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి మరోసారి అవకాశమివ్వండి

### 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సాత ప్రవీణ్ కుమార్

### చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 09: వార్త మిర్రర్:

శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా తన సతీమణి సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తన పదవికాలంలో చేసిన అభివృద్ధిని చూసి మరో అవకాశమివ్వండని 15వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఓటర్లను కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలతో కలిసి 15వ వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. చైర్ పర్సన్ గా ఉన్న కాలంలో శంకర్‌పల్లిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో 15వ వార్డును మున్సిపాలిటీలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దే బాధ్యతను బాధ్యాతయుతంగా నిర్వర్తిస్తానని హామీ ఇస్తున్నన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వార్డులోని ప్రతి సమస్యను బాధ్యాతయుతంగా పరి ష్కారిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందేలా



చర్యలు తీసుకుంటాన్నన్నారు. ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో ప్రతి వార్డును అభివృద్ధిలో ముందుంచుతానని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆ వార్డుల పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం 9 కోట్ల 80 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్ 9 ఫిబ్రవరి హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్లో 9. కోట్ల70 లక్షలతో సిసి రోడ్లు , బిటి రోడ్లు, పార్కులకు మెష్, డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అట్టి పనులకు సోమవారం ఆయా కాలనీల వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. 5.5 కోట్లతో టి కే ఆర్ కాలేజ్ రోడ్డు నుండి సాగర్ ఎంక్లేవ్ కాలనీ వరకు, షిరిడి సాయి కాలనీ జెడ్పీ రోడ్డు నుంచి సాగర్ రోడ్డు వరకు హస్తినాపురం సౌత్ కాలనీలో ఫుట్ పాత్ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. 3 కోట్ల తో విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం, 90 లక్షలతో నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీలో సిసి రోడ్డు కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా సాగర్ ఎన్క్లేవ్ లో సిసి రోడ్లు పార్కు అభివృద్ధికి 30లక్షల వాటన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారాలను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గత రెండు సంవత్సరాలుగా హస్తినాపురం డివిజన్ కు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులను చేపట్టామని సుజాత నాయక్ చెప్పారు. ఏ ప్రజా ప్రతినిధులు చేయని విధంగా నిధులు మంజూరు చేయించానని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాలనీలో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు అనేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ ప్రెసిడెంట్ మంకాల శేఖర్ రెడ్డి, అమర్నాథ్ యాదవ్,



వందనపురి కాలనీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చండీశ్వర్, నల్లవెల్లి మనోహర్ రెడ్డి, సాగర్ ఎంక్లేవ్ రాములు నాయక్, మైపాల్ రెడ్డి, సత్యం చారి, హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణుల ముమ్మర ప్రచారం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కోఆర్డినేటర్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పబ్బే శ్రీనివాస్ తో కలిసి గడప గడపకు ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రచారంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్ , వారి టీమ్ సభ్యులు చురుకుగా పాల్గొని, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గత రెండు సంవత్సరాల అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.అనంతరం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళనంలో పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు , శిశు సంక్షేమ శాఖల క్యాబినెట్ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళ బలపడితే కుటుంబం, కుటుంబం బలపడితే దేశం బలపడుతుందని ఆమె పేర్కొన్నారు.మహిళలు ముందుకు వస్తే సమాజం ముందుకు సాగుతుందని, మహిళల ఆశలు, అవసరాలు, హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మహిళా సాధికారతే సమాజ అభివృద్ధి అని, అదే కాంగ్రెస్ ప్రభుత్వ



ధ్యేయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని అన్ని 24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్‌తో పాటు రాధాకృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, నాగ సాయి తదితరులు, అలాగే పలువురు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫిబ్రవరి 24న 'ఛలో సెక్రటేరియట్'

.....హామీలు అమలు చేయకపోతే పోరాటం ఉధృతం: టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఫిబ్రవరి 9.. :

తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీజీఎస్ ఆర్టీసీ) కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 24న 'ఛలో సెక్రటేరియట్' కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది.ఈ మేరకు ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో సోమవారం జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి హాజరై ప్రసంగించారు. సుమారు రెండున్నర సంవత్సరాలుగా జేఏసీ ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు, యాజమాన్యం దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు నోచుకోలేదని వారు విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసీ విస్తరణ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్నీ అమలు చేయలేదని ఆరోపించారు.మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ కార్మికులపై విపరీతమైన పనిభారం మోపుతూ రోజుకు 16 గంటల వరకు బలవంతంగా



విధులు చేయిస్తున్నారని, దీంతో కార్మికుల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఎంతకాలం ఈ కష్టాలు అనుభవించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్టీసీ కార్మికుల్లో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతోందని, అందులో భాగంగానే ఫిబ్రవరి 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి 'ఛలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సి.ఎన్. కృష్ణ (ఎన్ఎంయు), జె. రాఘవులు (ఈయు), ఎన్. బాల్ రెడ్డి (ఈయు), ఎన్. బుద్ధ విశాల్ (బికెయు), ఎం.ఎ. మజీద్ (ఈయు), డి. రాంచందర్ (బిడబ్ల్యుయు), పాపయ్య గౌడ్, ముత్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారని కె. సాయినాథ్, ప్రచార కార్యదర్శి పేర్కొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం.....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానమెట్ ఆర్చ్ వద్ద సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలి వయస్సు సుమారు 50-60 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి తదుపరి చర్యల నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆమె ఆనియన్ రంగు పూల డిజైన్ ఉన్న చీర, మెరూన్ రంగు జాకెట్, గ్రే రంగు హూడీ ధరించి ఉండగా, రెండు చేతులకు బ్యాంగిల్స్ ఉన్నాయి. పరిశీలనలో ఎటువంటి గుర్తింపు కార్డు లభించలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# ప్రగతి పాఠశాలలో వైభవంగా 40వ వార్షిక క్రీడా మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 9జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 సంవత్సరాల ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటూ నిర్వహించిన 40వ వార్షిక ఆన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా జరిగింది. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమతుల్యతనిచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల నాలుగు దశాబ్దాల విజయగాథను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ నాగార్జున తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమ ఆరంభంలో విద్యార్థులు ప్రదర్శించిన ఆహ్లాదకరమైన స్వాగత నృత్యం సభకు హాజరైన అతిథులను ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు నిర్వహించిన శాసనబద్ధమైన పరేడ్, రిబ్బన్స్, రింగ్స్, శారీ యాక్టివిటీ, యోగ చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బాల బాలికలు రూపొందించిన పిరమిడ్స్, సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన మాస్ డ్రిల్, ఏరోబిక్స్ కార్యక్రమాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి పాఠశాల నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. పాఠశాల చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి పాఠశాల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవలందిస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం కొనసాగిస్తామని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,



విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ప్రగతి పాఠశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి అంతర్గత ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు, పిఈటిలు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రగతి పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకలు రాయికల్ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ఓయూలో మూడు రోజుల జాతీయ రాజకీయ శాస్త్ర సదస్సు ప్రారంభం

**భారత ఫెడరల్ వ్యవస్థ భవిష్యత్తుకు సదస్సు అంశాలు కీలకం: ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి**





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 9 :

ఉస్మానియా విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ సదస్సు సోమవారం ఓయూలోని ాఖజ×ూ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. ఓయూ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ సహకారంతో "రీ--ఇమేజింగ్ సెంటర్--స్టేట్ రిలేషన్స్ ఇన్ కాంటెంపరరీ ఇండియా: డిలిమిటేషన్, ఫిస్కల్ ఫెడరలిజం, వన్ నేషన్--వన్ ఎలక్షన్ అండ్ డిజిటల్ గవర్నెన్స్" అనే అంశంపై ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. సదస్సు ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక పాలనలో ఎదురవుతున్న సంక్లిష్ట సమస్యలకు అనుగుణంగా చట్టపరమైన, పరిపాలనా ఫ్రేమ్వర్క్‌ల అవసరం ఎంతో కీలకమని పేర్కొన్నారు. డిలిమిటేషన్, ఫిస్కల్ ఫెడరలిజం వంటి అంశాలు భారతదేశంలో సమాన ప్రాంతీయ అభివృద్ధికి, దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు.సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ అధ్యక్షత వహించారు. తన అధ్యక్ష ప్రసంగంలో రాజకీయ శాస్త్ర విభాగం జాతీయ స్థాయిలో రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన సమకాలీన విషయాలను ఎంచుకోవడాన్ని ప్రశంసించారు. విశ్వవిద్యాలయాలు రాజ్యాంగ, ప్రజాస్వామ్య చర్చలకు మేధో ఇంజన్‌లా పనిచేయాలని సూచించారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.300 కోట్ల విలువైన పరిశోధన ప్రాజెక్టులు లభించాయని, వాటితో పరిశోధనలు నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రారంభ సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం మాట్లాడుతూ, అకాడమిక్ సిద్ధాంతాలు -- గ్రామీణ ప్రజాస్వామ్య చర్యల మధ్య ఉన్న లోతైన అనుసంధానాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ అనుభవాల నుంచి పలు ఉదాహరణలు ప్రస్తావించారు.కీనోట్ స్పీకర్‌గా పాల్గొన్న ప్రొఫెసర్ అఫ్రోజ్ ఆలం (పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి) ఎన్నికల రాజకీయాలు, వన్ నేషన్--వన్ ఎలక్షన్ ప్రతిపాదన భారత ఫెడరల్ నిర్మాణంపై చూపే ప్రభావంపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. కృష్ణ కుమార్ సదస్సు ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించగా, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు సదస్సు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర్కొండపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు**

కల్వకుర్తి జనవరి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండమండలం ఊర్కొండపేట గ్రామ పంచాయతీ కార్యాలయలో సోమవారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఏడు కీలక అంశాల పై సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు.నూతన పాలక మండలి రాబోయే ఐదేళ్ల కాలానికి రూపొందించిన అభివృద్ధి కార్యాచరణ పై సమగ్రంగా చర్చించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామంలో నిరంతర మంచినీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, మురుగునీటి కాలువల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. వీధి విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని తీర్మానించారు.ఈ సందర్భంగా ఊర్కొండ పేట పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమర్పించిన నివేదికలను గ్రామస్తుల సమక్షంలో సమీక్షించారు. అలాగే గ్రామ పంచాయతీ ఆదాయ--వ్యయాల వివరాలను సభ ముందు ఉంచి, నిధుల వినియోగం పై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇచ్చారు. పారదర్శకతతో పాలన కొనసాగిస్తామని తెలిపారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కింద అమలు చేయాల్సిన పథకాలు, ప్రాజెక్టుల పై గ్రామస్తుల నుంచి సూచనలు స్వీకరించి తుది ప్రణాళికను ఖరారు చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల



భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందరి సహకారంతో ఊర్కొండపేటను మండలంలోనే ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ అబ్దుల్ రషీద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయాలి

**- రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి, ఫిబ్రవరి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని 8వ వార్డులో నరేష్ గౌడ్, హైమావతి అభ్యర్థులకు మద్దతుగా బీజేపీ నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..కల్వకుర్తి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎలాంటి గణనీయమైన అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. ప్రజలు అనేక మౌలిక వసతుల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే పట్టణంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించి, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తమకు అవకాశం కల్పించాలని, ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# మళ్లీ జోరు మొదలైంది.. పెరుగుతున్న బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే..

బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు లేదా స్థిరంగా కొనసాగవచ్చు. బంగారం, వెండిని కొనుగోలు చేసే సమయంలో ధరను తెలుసుకొని వెళ్లడం మంచిది. అయితే ఈ ధరలు నిన్నటి నుంచి నమోదైనవి మాత్రమే.. గత వారం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గణనీయమైన హెచ్చుతగ్గులు కనిపించాయి. అయితే ఈరోజు దేశంలో బంగారం, వెండి ధరలు పెరుగుదల ప్రారంభమైంది. అయితే, గత వారం చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం బంగారం రేటు ఔన్సుకు వి4,988.60కి చేరుకుంది. వెండి కూడా ఔన్సుకు వి77.525 వద్ద ముగిసింది.అయితే నిన్న వీజశలో బంగారం ధర 1.16% పెరిగి పది గ్రాములకు రూ.1,57,249కి చేరుకుంది. వెండి ధరలు 2.93% పెరిగి కిలోగ్రాముకు రూ.2,57,210కి చేరుకున్నాయి. ప్రస్తుతం ధరలు పెరుగుతున్నప్పటికీ, ఈ ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు చాలా ఎక్కువ పెరుగుదల నమోదైంది.వీజశ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో సాయంత్రం ట్రేడింగ్‌లో బంగారం, వెండి ధరలు పెరిగాయి. అయితే, ధరలు వాటి గరిష్ట స్థాయిల కంటే కొంచెం తక్కువగా ఉన్నాయి. వెండి ఎంసీఎక్స్ ఫ్యూచర్స్ 2.6% పెరిగి కిలోకు రూ.2,56,561 వద్ద ట్రేడవుతున్నాయి. గోల్డ్ వీజశ ఫ్యూచర్స్ 10 గ్రాములకు 1.2% పెరిగి రూ.1,57,351 వద్ద ఉన్నాయి.ఇక ప్రస్తుతం ఫిబ్రవరి 10వ తేదీన దేశీయంగా బంగారం, వెండి ధరలు మళ్లీ స్వల్పంగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,920 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,760 వద్ద కొనసాగుతోంది. ఇక కిలో వెండి ధర రూ.3,00100 వద్ద ట్రేడవుతోంది.వెండి ధరలు పెరిగాయి. అయితే, ధరలు వాటి గరిష్ట స్థాయిల కంటే కొంచెం తక్కువగా ఉన్నాయి. వెండి ఎంసీఎక్స్ ఫ్యూచర్స్ 2.6% పెరిగి కిలోకు రూ.2,56,561 వద్ద ట్రేడవుతున్నాయి. గోల్డ్ వీజశ ఫ్యూచర్స్ 10 గ్రాములకు 1.2% పెరిగి రూ.1,57,351 వద్ద ఉన్నాయి.ఇక ప్రస్తుతం ఫిబ్రవరి 10వ తేదీన దేశీయంగా బంగారం, వెండి ధరలు మళ్లీ స్వల్పంగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,920 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,760 వద్ద కొనసాగుతోంది. ఇక కిలో వెండి ధర రూ.3,00100 వద్ద ట్రేడవుతోంది.

# కవిత్వం..పాటలు ..పద్యాలతో మార్మోగిన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం

**-కవితా దునియా... కవిత జిందగీ పేర్లతో**

**ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు తెలుగు లిటరరీ కాంగ్రెస్ సాంస్కృతిక సంబరం**






సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 9 ..... విద్యార్థినీ ...విద్యార్థుల కేరింతలు.. అరుపులు .. కేకలు.. ఆనందోత్సాహాల మధ్య.. అంబరాన్ని అంటే విధంగా యువ కవుల కవిత్వం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉప్పొంగుతూ యువతి యువకులను ఉరక లెత్తించింది. నిత్యం కళాశాలలో తరగతులు... లైబ్రరీలలో పుస్తకాలతో కుస్తీపట్టే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఒక్కసారిగా ఆకాశమే తమ హద్దుగా ఆనందపరవశంలో మునిగిపోయారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న "రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్" ను పురస్కరించుకొని "అలిశెట్టి రజిత కవిత జిందగీ-అందెశ్రీ కవితా దునియా" వేదిక పేరుతో ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సోమవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు లిటరరీ కాంగ్రెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాసిం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి హాజరై ప్రసంగిస్తూ తెలుగు సాహిత్యంలో ఆధునిక సాహిత్యం నుంచి మొదలుకొని భావ , విప్లవ , శ్రీవాద, దళిత, బీసీ అనేక వాదాలుగా నేడు సాహిత్యం వచ్చిందని తెలిపారు. అనేక వాదాలతో ఇప్పుడు కవిత్వంలో మనం ఎక్కడ ఉన్నామని మనకు మనం ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో యుద్ధాలు జరుగుతూ కొన్ని దేశాలు, కొంతమంది ప్రజలు బలవుతున్నటువంటి సమయంలో తెలుగు సాహిత్యకారులు విశ్వ మానవ దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఉందని కోరారు. సమకాలీన సమాజంలో ఎన్నికలలో రాజకీయ నాయకులు ఇస్తున్న హామీలు... ప్రచారం చేస్తున్న తీరు... హామీలను తుంగలో తొక్కుతున్న తీరు గురించి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఒక కవిత ద్వారా వివరిస్తూ ఆహుతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన భారత్ విద్యాసంస్థల అధినేత సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాహిత్యం అనేది మనిషిని మనిషిగా నిలబెట్టడం కోసం ఉపయోగపడుతుందన్నారు. నేటి తరం యువతకు సమాజ హితం కోసం పనిచేసేందుకు తెలుగు లిటరరీ కాంగ్రెస్ దోహదం చేస్తుందని ఆయన కొనియాడారు. ఓయూ మాజీ విద్యార్థి నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ సజీవ చైతన్యానికి ఆర్ట్స్ కళాశాల ఒక నిలువెత్తు సాక్ష్యం అని పేర్కొన్నారు . హెచ్ యు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు సభలో ప్రసంగించారు. ఈ "కవిత జిందగీ -కవితా దునియా" ఈ సాంస్కృతిక కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత కాసర్ల శ్యామ్ తన పాట ...మాటతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. సూర్యవంశీ, శరణ్య , జాదవ్ అంబదాస్ , వినోద్ తదితరులు కవిత శీర్షికతో.. అపరాజిత, శ్రీశైలం, చంద్రశేఖర్, సలీం కందికొండ మొదలైన వారు పాట లతో విద్యార్థినీ విద్యార్థులను కేకలు పెట్టించారు. ఇదే ప్రాంగణంలో ఒగ్గు కథ, కోలాటం, చిందు గానం, మొదలైన కళారూపాలతో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కళాకాంతులతో మెరిసింది.